# TELUGU

## (Second Language)

***(Three hours)***

*Answers to this Paper must be written on the paper provided separately.*

*You will **not** be allowed to write during the first 15 minutes.*

*This time is to be spent in reading the question paper.*

*The time given at the head of this Paper is the time allowed for writing the answers.*

---

*This paper comprises of two Sections; **Section A** and **Section B.***

*Attempt **all** the questions from **Section A**.*

*Attempt **four** questions from **Section B**, answering at least **one** question each from the **two** books you have studied and **any two** other questions from the same books you have compulsorily chosen.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION—A (40 Marks)

*Attempt **all** questions.*

**Question 1**

Write a short composition in Telugu of approximately **250** words on any **one** of the following topics :— [15]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **250** పదములలో తెలుగులో ఒక సంక్షిప్త వ్యాసమును వ్రాయుము :—

(i) క్రమశిక్షణ విద్యార్థుల అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుంది. విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ యొక్క ఆవశ్యకతను చర్చిస్తూ, ఒక చక్కని వ్యాసమును వ్రాయుము.

(ii) పండుగలు మన సంస్కృతికి సంప్రదాయాలకు పట్టుగొమ్మలు. మనం జరుపుకొనే పండుగలలో నీకు నచ్చిన ఒక పండుగను గూర్చి వివరిస్తూ, ఆ పండుగ విశిష్టతను వ్యాసములో వివరించుము.

(iii) వన సంపద - మన సంపద. వన మహోత్సవాలు అనే పేరుతో మనం వేడుకలు చేసుకొని ఆనందంగా గడుపుతాము. ఈ వన మహోత్సవాలను జరుపుకోవటంలోని అంతరార్థమును, ఆవశ్యకతను ఒక వ్యాసములో చర్చించుము.

---

**Specimen Question Paper 2019 Onwards**

© *Copyright reserved*

www.careerindia.com

(iv) 'కలసి ఉంటే కలదు సుఖం' - అనే వాక్యానికి నిలువెత్తు ఉదాహరణ ఉమ్మడి కుటుంబం. క్రమంగా కనుమరుగవుతున్న ఉమ్మడి కుటుంబాలు, దానికి కారణాలు, వాటి ఆవశ్యకత మొదలగునవి తెల్పుతూ మంచి వ్యాసమును వ్రాయుము.

(v) ఈ క్రింది చిత్రమును (Picture) బాగుగా పరిశీలించి, నీకు తోచిన కథను గానీ, వ్యాసమును గానీ సొంత మాటలలో వ్రాయుము —



**Question 2**

Write a letter in **Telugu** in approximately 120 words on any **one** of the topics given below :—

ఈ క్రింది విషయములలో ఏదైనా **ఒక** దానిని గూర్చి సుమారు 120 పదములలో **తెలుగులో** ఒక లేఖను వ్రాయుము :—

(i) విజయవంతముగా పరీక్షలు వ్రాసిన తర్వాత నీ భవిష్యత్తు ప్రణాళికను (Future Plan) గూర్చి నీ మిత్రునికి ఒక లేఖను వ్రాయుము.

www.careerindia.com

(ii) నిత్యావసర వస్తువుల ధరలు ఒకేసారి పెరగటంవలన నిరుపేదల జీవితం కష్టంగా గడుస్తున్నది. ఈ విషయమై తగిన చర్యలు తీసుకొమ్మని కోరుతూ సంబంధిత అధికారికి పత్రికా ముఖంగా ఒక లేఖను వ్రాయుము. [7]

**Question 3**

Read the passage given below and answer in **Telugu** the questions that follow, using your own words as far as possible :—

ఈ క్రింది విషయమును బాగుగా చదివి బాగుగా అర్థం చేసుకొని సాధ్యమైనంతవరకు నీ సొంత మాటలలోనే క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము :—

అనాదిగా భారతదేశం సాగించిన విదేశీ వాణిజ్యంలో ఆంధ్రదేశం ముఖ్య భాగస్వామిగా ఉండేది. 'ది పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' అనే గ్రీకు గ్రంథం నుండి, టాలెమీ రచనల నుండి ఘంటసాల, కోడూరు మొదలైన రేవు పట్టణాలను గురించి వాటి ఎగుమతి దిగుమతులను గురించి వివరాలు లభిస్తున్నాయి. ఆ వాణిజ్యానికి, తద్వారా ఆంధ్రదేశం ఆర్జించిన లాభాలకు నిదర్శనంగా ఆంధ్రదేశం నలుమూలలా రోమన్ చక్రవర్తుల నాణేలు లభించాయి. కాకతీయ రెడ్డి యుగాల్లో మోటుపల్లి విదేశీ వాణిజ్యానికి కేంద్రం కాగా కుతుబ్‌షాహీల కాలంలో మచిలీపట్టణం, నర్సపూర్ రేవులు విదేశీ వాణిజ్యం ద్వారా అంతర్జాతీయ ప్రఖ్యాతినార్జించాయి. మధ్య యుగంలో తూర్పు పశ్చిమ దేశాల మధ్య వాణిజ్యం చాలా వరకు అరబ్బుల చేతుల్లో ఉండేది. ఐరోపా విపణి వీధుల్లో అరబ్బు వర్తకులు పెద్ద ఎత్తున లాభాలు గడిస్తుండేవారు. నాటి వాణిజ్యం కొంత సముద్ర మర్గాల ద్వారా మరికొంత భూమార్గాల ద్వారా జరుగుతూ ఉండేది. ఈ మార్గాలకు నల్ల సముద్ర ముఖ ద్వారంలో తూర్పు రోమన్ (బైజాన్‌టయిన్) సామ్రాజ్య రాజధానియైన కాన్‌స్టాంట్ నోపిల్ నగరం కూడలి. ఐరోపా వర్తకులు అరబ్ మధ్య వర్తులను తొలగించి, తూర్పు దేశాలకు సముద్ర మార్గం పరిశోధించాలని తీవ్ర ప్రయత్నాలను ప్రారంభించారు. ఇదే సమయంలో అటోమన్ తురుష్కులు 1452లో కాన్‌స్టాంట్ నోపిల్ నగరాన్ని ఆక్రమించి తూర్పు పశ్చిమ దేశాల మధ్య వాణిజ్యానికి ఆటంకం కల్గించారు. ఇది జరిగిన అనతి కాలానికే ఐరోపా నావికుల ప్రయత్నాలు ఫలించి పోర్చుగీసు నావికుడైన వాస్కోడిగామా 1498లో ఆఫ్రికా ఖండం చివరనున్న గుడ్ హోప్ అగ్రాన్ని చుట్టి హిందూ మహా సముద్రంలోకి ప్రవేశించి గుజరాత్ వర్తకుల సాయంతో భారతదేశం పశ్చిమ తీరంలోని కళ్ళికోలు రేవు చేరినాడు. ఐరోపాకు, ఇండియాకు మధ్య గుడ్ హోప్ మార్గం ఏర్పడింది.



www.careerindia.com

ఇది ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ సంఘటన. నాటి నుండి క్రమంగా ప్రపంచ వాణిజ్యం అరబ్బుల చేతి నుండి ఐరోపా జాతీయుల పరమయింది. మధ్య ధరా సముద్ర ప్రాంత రాజ్యాలు ప్రాధాన్యం కోల్పోయి అట్లాంటిక్ మహా సముద్ర తీర దేశాల ప్రాధాన్యం పెరిగి నూతన ప్రపంచ (అమెరికా ఖండ) పరిశోధనకు దారి తీసింది. రాజకీయంగా, సాంస్కృతికంగా ఐరోపా విస్తరించడానికి గుడ్ హోప్ మార్గం తోడ్పడినందున ఆ మార్గ పరిశోధనతోనే ప్రపంచ చరిత్రలో ఆధునిక యుగారంభం జరిగిందని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

ప్రశ్నలు :—

(i) గుడ్ హోప్ మార్గ పరిశోధనను గూర్చి చరిత్రకారులు ఏమని అభిప్రాయపడ్డారు? [2]

(ii) ప్రపంచ వాణిజ్యం అరబ్బుల చేతి నుండి ఐరోపా జాతీయులపరమైన విధమేది? [2]

(iii) ఆనాటి వాణిజ్యం ఏయే మార్గాల ద్వారా జరిగేది? ఆ మార్గాల కూడలి ఏది? [2]

(iv) వాస్కోడిగామా ఎవరు? అతడెవరి సాయంతో ఎక్కడికి చేరాడు? [2]

(v) విదేశీ వాణిజ్యం ద్వారా అంతర్జాతీయ ప్రఖ్యాతి నార్జించిన రేవులేవి? [2]

**Question 4**

Answer the following according to the instructions given :—

(a) ఈ క్రింది తెలుగు జాతీయములలో **మూడింటికి** సొంత వాక్యములు వ్రాయుము :— [3]

(i) నడుము కట్టుట (ii) మూడు పువ్వులు-ఆరుకాయలు

(iii) పసిగట్టు (iv) గుండె చెరువుగా

(v) వీనుల విందు

(b) ఈ క్రింది పదములకు పర్యాయ పదములను వ్రాయుము : [2]

(i) కుసుమము (ii) వనిత

(c) ఈ క్రింది పదములకు వ్యతిరేక పదములు వ్రాయుము : [1]

(i) శత్రువు (ii) సద్గతి

(d) ఈ క్రింది పదములను విడదీసి వ్రాయుము : [1]

(i) యోగీశ్వరుడు (ii) హితోపదేశము

CAREERINDIA

(e) ఈ క్రింది వాక్యములలోని వర్ణ దోషములను సవరించి, వాక్యములను తిరిగి వ్రాయుము : [1]

(i) వణ్యప్రాణి సంరక్షణ ఒక ఉద్యమంగా రావాలి.

(ii) అన్ని దానాలలో అణ్ణ దానము మిన్న.

**SECTION—B (40 Marks)**

*Questions from only **two** of the following textbooks are to be answered.*
*Attempt **four** questions from this section.*
*You must answer at least **one** question from each of the **two** books, you have studied and any **two** other questions from the same books that you have chosen.*

## పద్య కదంబం (పద్యభాగం)

## PADYA KADAMBAMU (POETRY)

**Question 5**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

''సీతను దెచ్చుట మొదలుగ
నీతో నయ వాక్యములను నేఁ జెప్పితి, నీ
చేతమునఁ బెట్టవైతివి,
ఖ్యాతిగ నికనైన సీత నాతని కిమ్మా!''.

హితోపదేశము - ఆతుకూరి మొల్ల
HITHOPADESAMU - ATHUKURI MOLLA

(i) పై పద్య భావమును వ్రాయుము. [2]

(ii) సీతను అపహరించి తెచ్చిన తర్వాత లంకలో కలిగిన అపశకునాలేవి? [3]

(iii) కవయిత్రి మొల్లను గూర్చి నీకు తెలిసినది వ్రాయుము. [3]

(iv) 1. అంభోధి, 2. వైరమ్ము, 3. జవసత్త్వములు, 4. హితవచనంబులు - అనే మాటలకు అర్థములు వ్రాయుము. [2]

www.careerindia.com

**Question 6**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము:—

“తమ దారెరుగుట, వేగ ప
డమి, దాలిమి, విడుపు గలుగుటయు లేని ప్రభు
త్వము గలదె? వారి యందీ
సుమానుషము లొకడు బట్టి చూడంగలడే?

విదుర నీతి - తిక్కన సోమయాజి
VIDURA NEETHI - THIKKANA SOMAYAJI

(i) ఈ సందర్భంగా విదురుడు ధృతరాష్ట్రునితో ఎటువంటి లక్షణాలు లేని ప్రభుత్వం నిలువదని చెప్పాడు? [2]

(ii) ధర్మరాజును గూర్చి విదురుడేమన్నాడు? [3]

(iii) తిక్కన సోమయాజి రచనలేవి? అతని శైలి ఎటువంటిది? [3]

(iv) సైరించి, తాలిమి, ఉల్లము, కలిమి - అనే మాటలకు అర్థములను వ్రాయుము. [2]

**Question 7**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము:—

“మలయజము మేన జొబ్బిల్లనలఁది యంత
శ్రమము వాయంగ దాళవృంతముల విసరి
బంధురామోదిత కలిత ధూపంబులొసగి
మించు మణి దీపముల నివాళించి మరియు”.

స్నేహధర్మం - బమ్మెర పోతన
SNEHA DHARMAM - BAMMERA POTHANA

(i) ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు ఎవరికి, ఎటువంటి స్వాగత సత్కారములందించెను? [3]

(ii) శ్రీకృష్ణుడు స్నేహితునికి చేస్తున్న సత్కారములను చూసి అంతఃపుర కాంతలేమనుకొన్నారు? [2]

(iii) పోతన రచనలు ఏవి? అతని శైలి ఎటువంటిది? [3]

(iv) పరిరంభణము, ధరణీసురుడు, కనకకలశము, తల్పము - అనే మాటలకు అర్థములు వ్రాయుము. [2]

www.careerindia.com

CAREERINDIA

## గద్య కదంబం (గద్యభాగం)

## GADYA KADAMBAM (PROSE)

**Question 8**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"అంతలో కవిరాజరాజ శ్రీకృష్ణదేవరాయలు ముందు నిలబడి, పల్లకీ తన చేతితో ఎత్తుతాడు. తక్షణం కొందరు సామంతులూ, కొందరు కవులూ, పల్లకీ బొంగులకు భుజాలు తగిలిస్తారు."

అప్పుడు పుట్టి ఉంటే - దేవులపల్లి కృష్ణ శాస్త్రి

APPUDU PUTTI VUNTE - DEVULAPALLI KRISHNA SASTRY

(i) ఈ సందర్భంగా నంది తిమ్మన్నా, ధూర్జటి మొదలైన కవీశ్వరులెలా సంతోషించారు? [2]

(ii) సామ్రాజ్యం మారుమూలలదాకా పాకి పోయిన ఆ వార్త ఏమిటి? [2]

(iii) ఊరేగింపు ఎలా కొనసాగింది? [3]

(iv) శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారిని గూర్చి నీకు తెలిసినది వ్రాయుము. [3]

**Question 9**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"రాజుగారి కొడుకులయి ఉండి కూడా స్వయంగా చేపలు పట్టుకోవటానికి వెళ్ళడంలో నీకు సందేహం రాలేదా? నువ్వేదో మొండికెత్తి వాదిస్తున్నావు గానీ నిజం మాట్లాడటం లేదు."

ఒక చీమ కథ - డా. రావూరి భరద్వాజ

OKA CHEEMA KATHA - Dr. RAAVURI BHARADWAJA

i ఈ మాటలను ఎవరన్నారు? దానికి లభించిన సమాధానం ఏమిటి? [2]

ii ఈ సందర్భంగా పాలకులను గురించి చెప్పబడిన మాటలు వ్రాయండి? [3]

iii హీనాతిహీనంగా బతుకుతున్న మనుషుల గూర్చి ఎట్లు చెప్పబడినది? [3]

iv డా. రావూరి భరద్వాజగారిని గూర్చి నీకు తెలిసినది వ్రాయుము. [2]

www.careerindia.com

CAREERINDIA

**Question 10**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"అతనెంతో విచారించి ఈదుతూంటే అద్భుతమైన పరిమళం వేసింది. పడవ కర్ర అని గ్రహించి దానిని చేరి పైకెక్కి కూర్చున్నాడు. అది మంచి గంధం కర్ర. దాని మీద అప్పటికే అతని భార్య పడుకొని ఉంది."

ఇంద్ర ద్యుమ్నుని సముద్ర ప్రయాణం - మధిర సుబ్బన్న దీక్షితులు

INDRA DYUMUNI SAMUDRA PRAYAANAM - MADHIRA SUBBANNA DEEKSHITULU

i ఒడ్డుకు చేరిన ఇంద్రద్యుమ్నుడు అక్కడి వారిని ఏమని ప్రశ్నించాడు? [2]

ii ఇంద్రద్యుమ్నుని ప్రశ్నకు ఆ దేశంవారిచ్చిన సమాధానం ఏమిటి? [3]

iii విజయుడు ఎవరి కొడుకు? అతడక్కడికి ఎందుకు వచ్చాడు? [2]

iv కాశీమజలీ కథలు - రచించిన వారెవరు? వారిని గూర్చి నీకేమి తెలుసు? [3]

**గణపతి - చిలకమర్తి లక్ష్మీ నరసింహం (నవల)**

**GANAPATHI - CHILAKAMARTHI LAKSHMI NARASIMHAM (NOVEL)**

**Question 11**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"రోగములు వచ్చినప్పుడు పాడు కషాయములు రుచిలేని యరఖాలు త్రాగి గిజగిజ తన్నుకొనుటకంటే మాత్ర వేసుకొని తవ్వెడేసి తరవాణి త్రాగితే, యెక్కడి జబ్బక్కడ యెగిరి పోవును. తరవాణి త్రాగమని చెప్పని వైద్యుడు వైద్యుడా? కుడితి పశువుల కెంత బలము, మనుష్యులకు తరవాణి యంత బలము."

i ఈ సందర్భంగా తరవాణి మహాత్యమును గూర్చి చెప్పబడిన అంశాలేవి? [3]

ii తరవాణిని గూర్చిన ఉపన్యాసమును ఎవరిచ్చారు? ఈ సందర్భంగా అతన్ని గూర్చి చిలకమర్తిగారేమన్నారు? [3]

iii పిచ్చమ్మ తన కుమారునికి దృష్టి తగలకుండా ఏమేమి చేసేది? [2]

iv పిచ్చెమ్మ కుమారునికి ఉపనయనము తలపెట్టిన కారణమును వ్రాయండి. [2]

www.careerindia.com

**Question 12**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

''కాకినాడలో నున్న కాలమున గంగాధరుడు కనబరచిన ప్రజ్ఞను గూర్చి ఒకటి రెండు మాటలు చెప్పవలసి ఉన్నది.''

i ఆ గంగాధరునికి, ఈ గంగాధరునికి గల సామ్యమును వివరించండి. [3]

ii పాక శాసనుడనే పేరు గంగాధరునికి ఎలా సార్థకమయినది? [2]

iii కచేరీలోని గుమాస్తాలు గంగాధరుని గూర్చి ఎట్టి చమత్కారపు మాటలు పలికేవారు? [3]

iv గంగాధరునిపై బాలకవి పద్యములు వ్రాసిన కారణము ఏమిటి? [2]

**Question 13**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

''యయ్యా! నా కుమారుడు పుట్టిన మూడు నెలలకే మా యమ్మ చచ్చిపోయెను. వీరి మూలమున నింకెవరెవరు చచ్చిపోదురోయని భయమగుచున్నది. కాబట్టి వీని జాతకము వ్రాసి మీరెవరికేమి గండములున్నవో యేమి శాంతులు చేయవలెనో చెప్పవలెనని యడిగెను.''

(i) ఈ మాటలను ఎవరు, ఎవరితో, ఏ సందర్భంలో అన్నారు? ఆ కుమారుని పేరేమిటి? [2]

(ii) జాతకమును చూసి జోగావధానులు ఏమి చెప్పెను? [3]

(iii) గణపతిని బడికి పంపించిన సన్నివేశమును వివరించండి? [3]

(iv) అమ్మవారి గుడిలో పంతులుగారిని గూర్చి గణపతి ఏమని మొక్కు కొనెను? [2]

www.careerindia.com

CAREERINDIA

## విష్ణు శర్మ ఇంగ్లీషు చదువు - సి.ఎస్. రావు (నాటకం)
## VISHNU SHARMA ENGLISH CHADUVU - C.S. RAO (DRAMA)

**Question 14**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము—

"మీరు ఏ రోజుల్లో వ్రాశారు? మీరు వ్రాసినప్పటివాళ్ళు ఎవరైనా ఉన్నారా? ఇక్కడ స్వర్గంలో ఉంటే పిలిపిస్తాం."

(i) ఈ మాటలను ఎవరు, ఎవరితో అన్నారు? పంచతంత్రాన్ని ఎవరెవరు తెనిగించారు. [3]

(ii) డేనియల్ తనను తాను ఎలా ఋజువు చేసుకున్నాడు? [3]

(iii) చిన్నయసూరి తనను గూర్చి ఎలా తెలుపుకున్నాడు? [2]

(iv) బృహస్పతి విష్ణు శర్మ పఠించిన శ్లోకాలను గూర్చి ఏమన్నాడు? [2]

**Question 15**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"నాకొచ్చేది వరస కలలు. మధ్యాహ్నం పడుకున్నప్పుడు ప్రారంభమైన కల వరుసగా ఆ రోజు రాత్రి... మర్నాడు రాత్రి... ఆ తర్వాతి రాత్రిళ్ళు కూడా సాగింది."

(i) ఈ మాటలను విశ్వనాథగారు ఏ సందర్భంలో అన్నారు? వారు రాయబోయే నవల పేరేమిటి? [2]

(ii) నిద్రా దరిద్రుని గూర్చి విశ్వనాథగారు ఏమని తెలిపారు? [3]

(iii) రాఘవ కలలోకి ఏవేని వస్తాయని చెప్పాడు? [3]

(iv) విష్ణు శర్మతోపాటు విశ్వనాథగారి కలలోకి ఎవరొచ్చారు? ఆయన ఏ శతాబ్దానికి చెందినవాడు? [2]

www.careerindia.com

CAREERINDIA

**Question 16**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

“నేను ‘నీతి చంద్రిక’ రాసి నా కీర్తిని లోకంలో వ్యాపింప చేసిన తర్వాత మరణించాను. దానితో నేను ‘స్వర్గానికి’ వెళ్ళాను.”

(i) ఈ మాటలను ఎవరు, ఎవరితో చెప్పుచున్నారు? ఆంగ్ల భాష ఎవరెవరికి అర్థం కావడం లేదు? [2]

(ii) ఈ సందర్భంగా విశ్వనాథగారితో తిక్కనగారు ఏమన్నారు? [2]

(iii) అల్లరిమూక స్వర్గంలో ఎవరి మీద, ఎవరి ముందు తగాదాకు వచ్చారు? [3]

(iv) విష్ణు శర్మను ఆంగ్ల భాష నేర్చుకోవటానికి ఎవరు పంపారు? ఎందుకు? [3]

www.careerindia.com